# అభివృద్ధి చేశాం... సంక్షేమం అందించాం



మెరకముడిదాం: రైతుభరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామసచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గాదెలమర్రివలస గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. 680 కుటుంబాలు ఉన్న గాదెలమర్రివలస గ్రామానికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో రూ.19 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. గ్రామానికి చెందిన వందల మంది రైతుల భూములు వివరాలు రికార్డుల్లో లేకపోతే వాటిని జిరాయితీ భూములుగా రికార్డుల్లో నమోదు చేయించి పాస్‌పుస్తకాలు చేయించి ఇచ్చామని గుర్తుచేశారు. అలాగే గాదెలమర్రివలస నుంచి రాజులరామచంద్రపురం వరకు తారురోడ్డు నిర్మాణానికి మంత్రి బొత్స సత్యనారాయణ రూ.3.50 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించిగ్రామాల్లోనే ప్రభుత్వ భవనాలను నిర్మించి సేవలు అందిస్తున్నామని, మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని, పాఠశాలలు, ఆస్పత్రులను నాడు–నేడులో భాగంగా ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇవన్నీ కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మేలు జరుగుతుంటే చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అంతకు ముందు 'ఆడుదాం- ఆంధ్రా' టోర్నమెంట్ నిర్వహణ కోసం సచివాలయ సిబ్బందికి క్రీడా పరికరాలు అందజేశారు. అలాగే గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని, సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఎం.రత్నం, ఏఓ శ్రావణితేజ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడ్డి వేణుగోపాలరావు, నాయకులు బూర్లె నరేష్‌కుమార్, కర్రోతు నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ అట్టాడ దేవ, నాయకుడు నేరేళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసి చూపించాం



గుర్ల: సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గుర్ల: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాలను అభివృద్ధి చేసి చూపించామని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెద్దబంటుపల్లిలో సచివాలయ నూతన భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దబంటుపల్లి సచివాలయం పరిధిలో లవిడాం, రౌతుపేట, పెద్దబంటుపల్లి గ్రామాల ప్రజలకు ఈ నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాల రూపంలో ప్రజల ఖాతాల్లో రూ.21.80 కోట్లు జమ చేశామన్నారు. పెద్దబంటుపల్లి నుంచి పకీరుకిట్టాలి వరకు రూ.1.80 కోట్లతో తారు రోడ్డు నిర్మించామని తెలిపారు. పెద్దబంటుపల్లి సచివాలయం పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధులు నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. జనవరి నెల నుంచి సామాజిక పింఛన్‌దారులకు రూ.3 వేలు పింఛన్ అందజేస్తామని, డ్వాక్రా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగో విడత నగదును జనవరి నెల చివరి వారంలో విడుదల చేస్తామన్నారు. ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, జమ్ము స్వామినాయుడు, కెంగువ మధుసూదనరావు, సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ గౌరీశ్వరి, లవిడాం వైఎస్సార్‌సీపీ నాయకుడు బూర్లె అప్పలస్వామి పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్



మాట్లాడుతున్న ఉపఖజానాశాఖాధికారి నూకరాజు

చీపురుపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కోసం నెలలో ఒకసారి ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ నిర్వహించనున్నట్లు స్థానిక ఉప ఖజానా శాఖాధికారి(ఎస్‌టీఓ) నూకరాజు తెలిపారు. పట్టణంలోని చీపురుపల్లి, మెరకముడిదాం తాలూక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులతో శుక్రవారం ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించే దిశగా ప్రభుత్వం 2024 జనవరి నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాన్ని నిర్వహించనుందని చెప్పారు. ప్రతి నెలా మొదటి బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి విశ్రాంత ఉద్యోగుల భవనం ఆవరణలో ఈ కార్యక్రమం ఉంటుందని, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఫ్యామిలీ పెన్షనర్లు పుట్టిన తేదీలు తప్పుగా నమోదైతే పాన్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, స్కూల్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్, డాక్టర్ సర్టిఫికెట్ ద్వారా సరిచేస్తామన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చీపురుపల్లి, గరివిడి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొట్నూరు సత్యం, వై.సత్యం, కార్యదర్శులు అంపోలు సత్యనారాయణ, బి.మోహనరావు, కోశాధికారి బి.జగన్నాథం, గౌరవ అధ్యక్షుడు సుబుద్ధి లక్ష్మణరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని తాటిగూడ పీఏసీఎస్ పరిధిలోని వెదుళ్లవలస గ్రామ రైతుభరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు ఎడ్ల అప్పారావు ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోనె సంచులు, ధాన్యం రవాణాకు అయ్యే చార్జీలను రైతుల ఖాతాల్లో ప్రభుత్వమే జమచేస్తుందని తెలిపారు. సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,183 మద్దతు ధర ప్రకటించిందని చెప్పారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, వ్యవసాయశాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రైతులను ఇబ్బందిపెడితే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి

గంట్యాడ: ధాన్యం కొనుగోలుకు సంబంధించి మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని మిల్లర్లతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశమ య్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ కారణంగా తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. ధాన్యం తూ కం, కొనుగోలుకు సంబంధించి న ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన గోనె సంచులను అందించాలని సూచించారు. ఏఓ బి.శ్యామ్‌కుమార్, సీఎస్‌డీటీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

జామి: మండలంలోని అలమండ గ్రామానికి చెందిన రొంగలి రమేష్ ఇటీవల పాము కాటుకు గురై మృతిచెందాడు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం అలమండ గ్రామం వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు భార్య,తండ్రిని ఓదార్చి, అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి సూరిబాబురాజు, డీసీసీబీ డైరెక్టర్ పొంద్రంకి సంజీవి, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, ఉప సర్పంచ్ లగుడు దేముడు ఉన్నారు.

### గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌ల పంపిణీ

శృంగవరపుకోట: ఉజ్వల యోజన పథకంలో భాగంగా పట్టణంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద మండలంలోని 40 పేద కుటుంబాలకు సీఎస్‌డీటీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలరు రాజ్‌కుమార్, బీజేపీ నాయకులు దొడ్డి సూర్యారావు, మండల బీజేపీ అధ్యక్షుడు దాశెట్టి దశరథ్, చంద్రశేఖర్, బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల సందర్శన



విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎంఈఓ బాలభాస్కరరావు శుక్రవారం సందర్శించారు. వీలుపర్తిలో కేంద్ర రైల్వే, టెలికాం శాఖామంత్రి అశ్విన్ వైష్ణవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'లో నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు విద్యార్థినులు చేస్తున్న సాధనను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

### 78 మద్యం బాటిల్స్ స్వాధీనం

బొండపల్లి: మండలంలోని అంబటివలసలో జాతీయ రహదారి–26ను అనుకుని ఉన్న మద్యం దుకాణంలో నెలివాడ గ్రామానికి చెందిన పంటల రాము బాటిల్స్ కొనుగోలు చేసి ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించి 78 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్.రవి తెలిపారు. గ్రామంలో విక్రయించడానికి తరలిస్తుండగా నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

### నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గజపతినగరం: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శనివారం ప్రారంభించనున్నారని పీఏసీఎస్ చైర్మన్ కరణం ఆదినారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, రైతులు, సచివాలయ, పీఏసీఎస్ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

### జాతీయ మెగాలోక్ అదాలత్ నేడు

గజపతినగరం: స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ మెగాలోక్ అదాలత్ నిర్వహించ నున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన కేసులకు లోక్ అదాలత్ చక్కని వేదిక అని, కక్షిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.న్యాయవాదులు, పోలీసులు మెగాలోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు.

# బిల్లుల అప్‌లోడ్ శతశాతం పూర్తి కావాలి

- డిసెంబర్ 13లోగా అన్ని బిల్లులు అప్‌లోడ్ చేయాలి
- ఇంజినీరింగ్ అధికారుల సమీక్షలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: పంచాయతీల్లో గ్రామ సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలకు సంబంధించి బిల్లుల అప్‌లోడ్ శత శాతం పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివా సరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఆయన సమీ క్ష నిర్వహించారు. మండలం లో సచివాలయ, రైతు భరోసా, వెల్‌నెస్ కేంద్రాల భవన నిర్మా ణాలు ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని పనులకు బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు, ఎన్ని పనులకు బిల్లులు చెల్లించారని అధికారులను జెడ్పీ చైర్మన్ ఆరా తీశారు. ఇంజినీరింగ్ అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ఆయ న అసహనం వ్యక్తం చేశారు. ఇంతవరకు పూర్త యిన సచివాలయ, రైతుభరోసా, వెల్‌నస్ కేంద్రాల పనులకు సంబం ధించి ఈనెల 13వ తేదీలోగా ఆన్‌లైన్ లో బిల్లుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈబాధ్యత ఇంజినీ రింగ్ అసిస్టెంట్లదేనని, 13లోగా బిల్లుల ఆన్‌లైన్ పూర్తి కాని వారిపై చర్యలు తీసుకోవాల ని ఎంపీడీ ఓను ఆదేశించారు. చేసిన పనులకు మాత్రమే బిల్లులు సిద్ధం చేసి ఆన్‌లైన్ చేయాలని, జరగని పనులకు బిల్లులు ఇవ్వాల్సిన అవసరం లేద ని స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాల భవనాలకు తొలుత ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసినప్పటికీ తరువాత మరో రూ.3.6 లక్షలు అదనంగా మంజూరు చేసిందని, ఈమేరకు బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు. నియోజకవ ర్గంలో పలు గ్రామాలకు తారురోడ్లు మంజూరయ్యాయని, ఈ పనులకు త్వరలో రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ శంకుస్థాపన చేయనున్నారని, ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ డీఈలు చంద్రశేఖర్, రమణమూర్తి, ఏఈ రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల విశ్వేశ్వరరావు, పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు, కోరుకొండ దాలయ్య, సువ్వాడ అప్పలనాయుడు, రఘుమండ త్రినాథ్, ఇంజి నీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 'ఆడుదాం-ఆంధ్రా'ను విజయవంతం చేయాలి



సచివాలయాల సిబ్బందికి క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

మెంటాడ(గజపతినగరం రూరల్): క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహించనున్న 'ఆడుదాం- ఆంధ్రా' టోర్నమెంట్‌ను అధికారులు విజయవంతం చేయాలని, యువత సద్వి నియోగించుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పిలుపునిచ్చారు. 'ఆడుదాం- ఆంధ్రా' టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన క్రీడాపరికరాలను గజపతినగరం మండలంలోని సచివాల యాల సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీ సేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 'ఆడుదాం-ఆంధ్రా' పేరిట అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ నిర్వహిస్తోందన్నారు. 15ఏళ్లు దాటిన పురుషులు, మహిళలకు వేర్వేరుగా గ్రామ సచివాలయ, మండ ల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. గజపతినగరం నియోజవర్గంలో క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలకు 12 వేలమంది వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారని తెలిపారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, ఎంపీడీఓ కిశోర్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ము త్యాలనాయుడు, నాయకులు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, సామంతులు పైడిరాజు తదితతరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



బాధితుడు కృష్ణకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరం మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన చనపతి కృష్ణ మోకాళ్ల సమస్యకు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గతంలో ఆపరేషన్ చేయించుకున్నారు. బాధితుడిది పేద కుటుంబమని, వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను ఆ గ్రామపెద్దలు కోరగా... ఎమ్మెల్యే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు సిఫార్సు చేశారు. దీంతో సీఎం సహాయ నిధి నుంచి రూ. 1.30 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును బాధితుడికి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య శుక్రవారం అందజేశారు. ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, నాయకులు కరణం ఆదినారాయణ, బూడి వెంకటరావు, బెల్లాన త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌కు గుర్ల ఎస్‌ఐ

గుర్ల: మండల ఎస్‌ఐ హరిబాబునాయుడును వీఆర్‌కు పంపిస్తూ ఎస్పీ దీపిక ఉత్తర్వులు జారీచేశారు. గుజ్జింగివలస, జమ్ము గ్రామాల్లో నెలకొన్న వివాదాల్లో ఆయన వ్యవహరించిన తీరుపై పలువురు ఫిర్యాదులు చేయడం వల్లే వీఆర్‌కు పంపించారని చర్చ మండలంలో సాగుతోంది.

## గ్రంథాలయానికి కుర్చీల వితరణ



రీడింగ్ చైర్లు,ప్లాంక్‌లు అందజేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవి

శృంగవరపుకోట: స్థానిక శాఖా గ్రంథాలయానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కోన దేవి రూ.6 వేల విలువైన రీడింగ్ చైర్లు, ప్లాంక్‌లు శుక్రవారం అందజేశారు. దాతకు లైబ్రేరియన్ శ్రీధర్, పాఠకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం



మామిడిపల్లిలో తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

జామి: రైతుల నుంచి ప్రతిధాన్యం గింజా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కలగాడ పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో మిచాంగ్ తుఫాన్‌కు దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎవ్వరూ అధైర్య పడవద్దని ప్రభుత్వం ఆదు కుంటుందని హామీ ఇచ్చారు. పక్కాగా పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు సూచించారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని తేమశాతంతో సంబం ధం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. తహసీల్దార్ హేమంత్ కు మార్, ఏఓ కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పొంద్రంకి సంజీవి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల రమణబాబు, సర్పంచ్ బాదిరెడ్డి సత్యవతి, జామి పీఏసీఎస్ అధ్యక్షుడు సూర్యనారాయణ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న దంపతులు

## వేపాడలో ఆధ్యాత్మిక శోభ

వేపాడ: కార్తీక ఏకాదశి పర్వదినాన వేపాడలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాయి.కవితాగ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల్లో 1016 మంది దంపతులు పాల్గొన్నారు. భద్రాచలం వేదపండితులు భక్తులకు ఆశీస్సులు అందజేశారు. దమ్ములపాటి వెంకట అప్పారావు దంపతులు అన్నసమారాధన చేశారు.

# ఇంటింటికీ సంక్షేమం



దత్తిరాజేరు: షికారుగంజి సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు,జెడ్పీటీసీ రాజేశ్వరి



లక్కవరపుకోట: రేగలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



కొత్తవలస: వీరభద్రపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి, తదితరులు



గంట్యాడ: పెదవేమలిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. దత్తిరాజేరు మండలంలోని షికారుగంజి, వంగర, గంట్యాడ మండలంలోని పెదవేమలి, ఎల్.కోట మండలంలోని రేగ, కొత్తవలస మండలంలోని వీరభద్రపురం గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాలను మండల, స్థానిక నాయకులు, గ్రామపెద్దల సమక్షంలో ఎగురవేశారు.

– దత్తిరాజేరు/ గంట్యాడ/లక్కవరపుకోట/కొత్తవలస



దత్తిరాజేరు: వంగరలో ఇంటింట ప్రచారం చేస్తున్న నాయకులు

# రైతులకు ఇబ్బందులు తలెత్తకూడదు



బొండపల్లి: అధికారులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కృష్ణ



గజపతినగరం: మాట్లాడుతున్న వ్యవసాయసలహా మండలి చైర్మన్ పైడిరాజు

వర్షాలకు తడిసిన, రంగుమారిన ధాన్యం సేకరణలో రైతులకు మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా వ్యవసాయ అధికారులు అన్ని చర్యలూ తీసుకోవాలని బొండపల్లి, గజపతినగరం, కొత్తవలస మండలాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌లు తాళ్లపూడి కృష్ణ, సామంతుల పైడిరాజు, విరోతి కొండలరావు సూచించారు. బొండపల్లి రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే) , గజపతినగరం ఆర్బీకే–2, కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లి సచివాలయంలో ఆయా మండలాల వ్యవసాయ సలహా మండళ్ల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌లు మాట్లాడుతూ రైతుల నుంచి ఆఫ్‌లైన్ విధానంలో ధాన్యం సేకరించాలని, అలాగే తుఫాన్‌కు అరటి,మామిడి, కూరగాయల పంటలను గుర్తించి నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించాలని అధికారులకు సూచించారు. గజపతినగరం ఏడీఏ కె.మహారాజన్, బొండపల్లి ఏఓ పి.వి.మల్లికార్జునరావు, ఏఈఓ సంతోష్‌కుమార్, గజపతినగరంహెచ్ఓ రాజశేఖర్, ఏఓ సీహెచ్.ధనలక్ష్మి, పశువైద్యాధికారి శశిభూషణ్‌రావు, కొత్తవలస ఏఓ మాధురీశరణ్య, ఆర్ఐ రాజేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

– బొండపల్లి/ గజపతినగరం/ కొత్తవలస



కొత్తవలస: మాట్లాడుతున్న వ్యవసాయసలహా మండలి చైర్మన్ కొండలరావు